
## అడల్ట్స్ ఓన్లీ కథ

ఎం. మాధవీకృష్ణ

# ఆ నెలవంక...




'న్యూవేవ్ కన్‌స్ట్రక్షన్స్'

ఐదు ఫ్లోర్‌ల బిల్డింగ్ ముందు నేమ్‌బోర్డు అందంగా వేలాడుతోంది.

రియల్ ఎస్టేట్ బిజినెస్‌తో పాటు, పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్స్, స్టార్ హోటల్స్ దగ్గర్నుంచీ చిన్న ఇళ్లవరకూ ప్లాన్ అప్రూవల్‌తో మొదలుపెట్టి ఓపెనింగ్ సెర్మనీ వరకు అరేంజ్ చేసి ఇచ్చే కాంట్రాక్ట్ సంస్థ అది.

ప్రస్తుతం లోపల డిస్కషన్స్ జరుగుతున్నాయి.

''హియర్.. వి విల్ టేక్ ఎ కర్వ్. చూసేందుకు బాగుంటుంది'' బోర్డుమీద డ్రాయింగ్ షీట్ ఫిక్స్ చేసి ఎక్స్‌ప్లెయిన్ చేస్తూ చెప్పింది శైలజ.

''వాట్ ఎబౌట్ యువర్ ఒపీనియన్ మిస్టర్ రోహిత్?'' బాస్ అడిగాడు.

నిశ్శబ్దంగా.. ఆమె చెప్పేదాన్ని ఆలకిస్తూ ఏదో లోకాల్లో వున్న రోహిత్ ఉలిక్కిపడ్డాడు.

''ఆల్రెడీ దేరీజ్ ఎ బ్యూటిఫుల్ కర్వ్ సర్. వై క్రియేట్ ఎనదర్?'' గొంతు సవరించుకుంటూ అన్నాడు రోహిత్.

''కమ్ ఎగైన్!'' పక్కనే వున్న కొలీగ్ ఆశ్చర్యపోతూ అడిగాడు.

రోహిత్ చెప్పింది అర్థం కాక రెండు వంపులెక్కడ వున్నాయి అనుకుంటూ కళ్లజోడు సవరించుకుంటూ బోర్డువైపు చూస్తున్నాడు మరొకతను.

శైలజకి ఒక్కసారిగా మొహం ఎర్రబడింది. కోపంతో కళ్లు ఎర్ర మందారాలయ్యాయి.

తనకి తెలుసు. తను చీర కట్టుకొస్తే బ్లౌజ్‌కి, చీరకి నడుమ వుండే ఆ మధ్య భాగం మీదే వుంటుందని చూపు. ఇక ఆ రోజంతా ఇలా తిక్కతిక్కగానే బిహేవ్ చేస్తాడు. 'ఛ! అనవసరంగా చుడీదార్స్ అన్నీ ఈరోజే ఐరన్‌కి పంపించాను' అంటూ విసుక్కుంది లోలోపల.

తెల్లగా మెరిసిపోతూ కనిపిస్తున్న సన్నని నడుమును పూర్తిగా చీరతో కప్పేస్తూ, కొంగు బిగించి దోపుకుని ''మిస్టర్ రోహిత్.. ప్లీజ్ కాన్సన్‌ట్రేట్ హియర్'' అంటూ మరోసారి ఎక్స్‌ప్లెయిన్ చేసింది.

డిస్కషన్ అయిపోయింది.

''యు డిడ్ ఎ గుడ్ జాబ్ శైలజా'' అంటూ బాస్ మెచ్చుకున్నాడు.

అయినా ఆ ప్రశంసలేవీ ఆమె మనసును తాకలేదు.

ఎవరితోటీ మాట్లాడకుండా ఆఫీస్ అవర్స్ అయ్యాక పైన ఫిఫ్త్ ఫ్లోర్‌లో లిఫ్ట్ ఎక్కింది. డోర్ క్లోజయ్యే టైమ్‌కి ఎడంకాలు అడ్డం పెడుతూ లోపలికి ఎంటరయ్యాడు రోహిత్ ''ఎక్స్‌క్యూజ్‌మి'' అంటూ.

అతన్ని చూడగానే కోపంగా మొహం తిప్పుకుంది శైలజ. కోపమంతా చూపిస్తూ 'గ్రౌండ్‌ఫ్లోర్' బటన్ మీద కసిగా నొక్కింది.

''సారీ..! ఇందాక..'' చిన్నగా, తప్పుచేసిన వాడిలా చెబుతున్న రోహిత్ మాటలకు ''హు!'' అంటూ ఒక్కసారి విదిలింపుగా ఒంటిపొరగా వున్న

చీరని విసురుగా భుజంపైకి లాక్కుని రెండో స్టెప్ వేసుకుంది.

చీరకొంగు పెద్దగా వుండటంతో అది పక్కనే వున్న రోహిత్ మొహాన్ని కప్పేసి తల వెంట్రుకల మీదుగా కళ్లు, ముక్కు తాకుతూ పెదాల మీదకి జారుతూ వచ్చింది.

ఒక్కసారిగా అతని మదిలో గులాబీల పరిమళం. అతనిలో ఏదో స్పర్శ.. ఆర్తి.. తపన.. సరాగాల వీచిక. మొహమంతా మోహంతో ఎరుపెక్కిపోయింది.

పక్కకి తిరిగి అతని వైపు చూసిన ఆమె మదిలో ఏదో కలవరం.. మొహంలో తడబాటు.. అంతలోనే నిర్లక్ష్యం.

ఆమె భావాలు గమనించిన అతను ''నేనేమీ టచ్ చెయ్యలేదు'' నీ చీరే వచ్చి తాకింది అన్నట్లు రోషంగా చెప్పాడు.

పార్కింగ్ ప్లేస్‌లో వున్న స్కూటీ వేసుకుని ఇంటికి వచ్చిపడింది శైలజ. వస్తూనే మంచంపై వాలిపోయింది.

★ ★ ★

''ఏదీ.. నీ మొహం చూడనీయ్..'' సిగ్గుతో తొలిరాత్రి తల దించుకున్న తన మోముని రెండు చేతులతో ఎత్తిపట్టుకుంటూ అడిగాడు భర్త.

''ఫరవాలేదు.. బాగున్నావు..'' మొదటిసారి చూస్తున్నట్లు చెప్పాడు.

ఆమె కనుదోయిలో ఆశ్చర్యం. ''మరేం లేదు. పెళ్లి చూపుల్లో నువ్వు తల దించుకుని కాఫీ కప్పులందిస్తుంటే ఈ నెలవంకను చూశాను'' చాలా ఇష్టంగా నడుము భాగాన్ని తాకుతూ చెప్పాడు. ''ఇక అక్కడే ఫ్లాటయిపోయాను. మొహం చూసిందెక్కడ?'' నవ్వుతూ చెప్తున్న భర్తని చూసి మురిసిపోయింది శైలజ.

అప్పట్నించీ అతను ఆ ప్లేస్‌కు పెట్టుకున్న పేరు 'నెలవంక' అయ్యింది.

సన్నగా.. నున్నగా మెరుస్తూ.. మధ్యలో చిన్న మడతతో నునుపుగా జారిపోతూ.. వంపులు తిరిగిన ఆమె నడుమును చూస్తుంటే అతనికి చిన్నప్పుడు వాళ్ల అమ్మమ్మగారి ఊర్లో చూసిన వంపులు తిరిగిన సెలయేరు.. వెన్నెల వెలుగుకి మెరుస్తూ నీటి ఉపరితలంపై పైపైన తేలుతున్న అలలు.. ఒడ్డున పాయలు పాయలుగా పేరుకున్న ఇసుకతిన్నెలు గుర్తుకొచ్చేవి.

''ఈ అందం ముందు అవేపాటి?'' చేయి వేసి నిమురుతూ అనేవాడు. ''రియల్లీ ప్రవోకింగ్'' మత్తెక్కిపోతూ అతను చెప్పే మాటలకు ఆమె మనసు మధుకలశమయ్యేది.

కొద్దిగా సన్నబడితే ''నా క్రిసెంట్ మూన్ చిక్కిపోతుంది జాగ్రత్త'' అనేవాడు.

ఏ డబ్బా కోసమో కిచెన్‌లో స్టూల్ వేసుకుని రెండుచేతులూ పైకెత్తి తీస్తుంటే సడెన్‌గా వచ్చి సుతిమెత్తగా ''అక్కడ'' అనేవాడు.

భయంతో కెవ్వుమని అరిస్తే- డబ్బాలోనుంచి జారిపడిన పిండి ఇద్దర్నీ తెల్లగా నింపేసేది. బాల్కనీలో నిలబడి ఎప్పుడైనా పున్నమిచంద్రుడ్ని చూస్తుంటే ''నా నెలవంక కన్నా బాగున్నాడా?'' అంటూ లోపలికి లాక్కుపోయేవాడు.

అతను చేసే అల్లరి ఆమెకు చిరుకోపంతో పాటు సంతోషాన్ని కలిగించేది.

''ఓ పక్క సివిల్ ఇంజనీరింగ్.. మరోపక్క కవిత్వం.. పొంతన లేని టేలెంట్లు'' అంటూ నవ్వేది శైలజ.



ఓరోజు ''నువ్వు ఇకనుంచీ ఆఫీసుకి చుడీదార్లే వేసుకురా'' చెప్పాడు.

''ఏం?''

''ఆ పరాంకుశంగాడు నిన్నే ఎక్కువగా చూస్తున్నాడు. ముఖ్యంగా నా నెలవంకని'' కినుకగా చెప్పాడు.

''యు ఆర్ పొసెసివ్'' నవ్వుతూ చెప్పింది.

సరదాల సరిగమల సంసారంలో ఓరోజు వర్క్ హెవీగా వుండటంతో అలిసిపోయి వచ్చి పడుకుంది శైలజ.

## అశిన్ ప్రేమాయణం!!

**కేరళ కుట్టి అశిన్ మలయాళ, తమిళ సినీ రంగాల కంటే తెలుగులోనే ఎక్కువగా పాపులర్ అయింది. ఆమె తాజా చిత్రం 'అన్నవరం' కూడా ఆమెకి మంచి పేరునే తెచ్చిపెట్టింది. దాదాపు మూడేళ్లకి పైగా హీరోయిన్‌గా బిజీగా వుంటూ వస్తున్న అశిన్ గురించి ప్రేమాయణాల్లాంటి వార్తలు ఇంతదాకా రాలేదు. కానీ ఇన్నాళ్లకి ఆమె ఓ యువ హీరోకి బాగా 'చేరువ' అయినట్టు ఇద్దరూ చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్నట్టు సినీ జనాలు చెవులు కొరుక్కోవడం ప్రారంభమైంది. ఈ వార్తల్లోని నిజాలు కాలప్రవాహంలో తెలుస్తాయి!**

వాళ్ల ఫస్ట్‌నైట్ రూల్ ప్రకారం పగలు ఎన్ని తిప్పలు పడ్డా, పోట్లాటలు వచ్చినా రాత్రిళ్ళు ఎడం కాకూడదనేది వాళ్ల ఒప్పందం. అదీ కాక- ఒక్కరోజు దూరానికి, మరుసటిరోజు అతను ప్రదర్శించే చికాకుకి అంతమే వుండదు.

''శైలూ! ఈ టవలేంటి ఇక్కడ పెట్టావ్? ఈ బెడ్‌షీట్ నిన్నట్నుంచీ మార్చలేదు..'' అంటూ చిన్న చిన్న విషయాల్లో వేలుపెట్టి చూపిస్తూ చిరాకుపడేవాడు. ఆఫీసులో కూడా అంతే. వర్క్ మీద కాన్‌సన్‌ట్రేట్ చెయ్యలేడు. ఏదో కోల్పోయినట్లుగా ఫీలయ్యేవాడు.

అదే మామూలుగా అయితే టవలూ-బెడ్‌షీట్ లాంటి చిన్న చిన్న విషయాలు పట్టవు అతనికి.

''నేను హెల్ప్ చేయనా.. ఆఫీసుకి టైమవుతోంది'' అంటూ కిచెన్‌లోకి కూడా వచ్చేస్తాడు.

ఆరోజు ''శైలూ!'' అంటూ దగ్గరికి చేరిన భర్తని ''ప్లీజ్! అయామ్ టయిర్డ్''

అంటూ పక్కకి తోసేసింది.

మర్నాడు అతని కోపతాపాలు షరా మామూలే. దాంతో విసుగొచ్చేసింది ఆమెకు.

''అతనికి తగ్గట్లుగా వుంటేనేనా?'' ఆమెలో కూడా బెట్టు. ఒక్కరోజు అలక కాస్తా మూడ్రోజులకు పెరిగింది. దినచర్యలు మామూలుగానే జరుగుతున్నాయి. ఇద్దరూ ఆఫీసుకు ముభావంగా వెళ్ళొస్తున్నారు. పెళ్లైన సంవత్సరంలో మొదటిసారి భార్యాభర్తలిద్దరికీ ఎడమొహం పెడమొహం.

ఆలికి దూరమై ఆవురావురుమంటున్న.. అతనూ బెట్టుగానే వుంటున్నాడు.

ఈలోపు బాస్ కూతురు షైనీ బొంబే నుంచి దిగిపోయింది. శైలజ కన్నా రెండేళ్లు చిన్నదీ, వన్నె చిన్నెల వయ్యారి. మగాళ్లందరితో చనువుగా మాట్లాడటం.. జోక్స్ కట్ చేయటం ఆ అమ్మాయి హాబీ.

''తను సోషల్‌గా మూవ్ అవుతున్నా అనుకుంటుంది కాబోలు'' అనుకునేది శైలజ.

పైగా షైనీకి తన మొగుడంటే అందర్లోకి కాస్తంత క్రేజ్ వున్నట్లు అన్పించేది శైలజకు.

పని వున్నా, లేకపోయినా మాటిమాటికీ వచ్చి ఈయన దగ్గరే నిలబడుతుంది అంటూ విసుక్కునేది. ఓరోజు ''హౌ ఈజ్ మై శారీ? బాగున్నానా నేను?'' అంటూ అతని టేబుల్‌పై దాదాపు పడిపోతున్నట్లుగా ఒంగి అడిగింది షైనీ.

ఆరోజు ఫీల్డ్‌వర్క్ లేకపోవటంతో కన్‌స్ట్రక్షన్ ఎస్టిమేషన్స్ సరిచూసుకుంటూ ఆఫీసులోనే వుండిపోయాడు అతను.

ఎప్పుడూ జీన్స్ ప్యాంట్స్, టీ షర్ట్‌లో రఫ్‌గా, మగరాయుడిలా వుండే షైనీ.. ఆరోజు శారీలో రావటం అందర్నీ ఆశ్చర్యపరిచింది. వయసు తెచ్చిన అందం, డబ్బులో పెరుగుతుండటం వలన వచ్చిన వన్నె తోడవటంతో చీరలో చాలా అందంగా..సొగసుగా మెరిసిపోతోంది ఆమె.

''సింప్లీ సూపర్బ్'' నిజంగానే హార్ట్‌ఫుల్‌గా అప్రిషియేట్ చేస్తూ చెప్పాడు.

''థేంక్యూ!'' మురిసిపోతూ చెప్పింది.

అదే కేబిన్‌లో పక్క టేబిల్‌మీద వర్క్ చేసుకుంటున్న శైలజ కసిగా పళ్లు నూరుకుంది.

ఈలోపు డిజైనర్ ఒకతను షైనీ దగ్గరకు వచ్చాడు. ''మేడమ్! మీ ఫాదర్ ఈ డిజైన్స్ మీకోసారి చూపించమన్నారు'' అంటూ ఫైల్ తెచ్చిచ్చాడు.

టేబుల్‌ని ఆనుకుని అక్కడే నిలబడి ఫైల్ చూడటం మొదలుపెట్టింది.ఎందుకో అనుమానమొచ్చి మొగుడి వైపు పక్కకి తిరిగి చూసింది శైలజ.

ఏదో ట్రాన్స్‌లో వున్నట్లుగా.. ఇహలోకంలో లేడతను.

అందంగా వంపు తిరిగి నున్నగా మెరుస్తున్న షైనీ నడుం మీద వుంది అతని చూపు.

అతని చేతివేళ్లు నిదానంగా ముందుకు కదలటం గమనించింది శైలజ. ఒక్కసారిగా కోపం, రోషం..దాని వెంట దుఃఖం కమ్ముకొచ్చాయి ఆమెకు. ఒక్కసారి ఆ వంపు తిరిగిన చోట చేతివేళ్లతో తడిమాక అతని నెక్స్ట్ స్టెప్ ఏంటో ఎన్నోసార్లు అతని పెదవుల స్పర్శ రుచి చూసిన ఆమె నడుముకి తెలుసు.

''రోహిత్!'' బిగ్గరగా పిలిచింది.

అతను ఉలిక్కిపడటం, షైనీ ''వాట్ హేపెండ్!'' అంటూ ఇటుకేసి తిరగటం జరిగాయి.

''నథింగ్! టుడే ఐ వాంట్ సమ్ లీజర్ షైనీ'' అడుగుతూ ఇంటికొచ్చేసింది. ఆ ఇన్సిడెంట్ జరిగి వారమైనా.. మర్చిపోలేకపోతోంది శైలజ. గుర్తుకొచ్చినప్పుడల్లా రోహిత్ మీద కోపం ముంచెత్తుతోంది ఆమెని. రెండు, మూడుసార్లు అతను ఏదో చెప్పాలని ట్రై చేసినా ఆమె వినిపించుకోలేదు.

అతన్ని ఏడిపించాలని కసిగా.. ఇంట్లో వుంటే ఒళ్ళంతా కప్పేసినట్లుగా నైటీలు, ఆఫీసుకైతే చుడీదార్స్‌లో వెళుతోంది. ఈరోజే మళ్ళీ చీర కట్టటం.

ట్రింగ్.. మంటూ కాలింగ్‌బెల్ మోగటంతో లేచి మొహం కడుక్కుని వెళ్ళి తలుపు తీసింది.

లిఫ్ట్‌లో ఆమె కోపాన్ని చూసిన రోహిత్ భయం, భయంగా ఇంట్లోకి అడుగుపెట్టాడు. రోజూ ఆఫీస్ అవర్స్ అవగానే శైలజతోపాటు ఇంటికొచ్చే అతను ప్రస్తుతం వాతావరణం సెగలు, పొగలతో మండిపోతుండటంతో లేట్ చేస్తున్నాడు.

లోపలికి రావటమే తల దించుకుని శైలజ వైపు చూడకుండా నుదుటిపై అరచేయి అడ్డుపెట్టుకుని వచ్చాడు.

రావటంతోనే ఫోన్ మోగింది.

''హలో!'' అంటూ ఎత్తాడు. అవతల అతని తల్లి మాట్లాడుతోంది.

''బాగున్నాం మమ్మీ! మీరు?'' అడిగాడు.

''ఆ..ఆ..తనా.. బాగుంది'' చెప్తున్నాడు.

ఆవిడ ఏదో అడుగుతోంది.

''లేదు..లేదు..బయట తినటం లేదు. నీ కోడలికేం? పనిమంతురాలు. తెలివికలది. ఉదయాన్నే లేచి చేస్తుంది అన్నీ. అదీకాక ఇంటి భోజనం అలవాటు పడ్డాక హోటల్‌లో తినబుద్ధి కాదు'' భార్య వైపు ఓరగా చూస్తూ చెప్పాడు.

ఆ మాటలు ఆమె మనసు మీద పనిచేస్తాయని తెలుసు అతనికి. స్నానానికి వెళుతూ.. అరచేయి నుదుటిపై అడ్డం పెట్టుకుని..కళ్లు దించుకుని..నేను నీవైపు చూడటం లేదన్నట్లుగా ఆమె ముందునుంచీ బాత్రూమ్‌లోకి వెళ్ళాడు. అతను స్నానం కానిచ్చి, వచ్చేటప్పటికి మొబైల్ రింగవసాగింది.

అటుపక్క షైనీ అడుగుతోంది ''డాడీ డిస్కషన్స్ కంప్లీట్ చెయ్యమన్నారు. షల్ వి డూ?'' అని.

''సారీ షైనీ! ఐ కాంట్ స్పెండ్ మై లీజర్ టైమ్ ఫర్ ఎనీ వన్ ఎక్సెప్ట్ ఫర్ మై బెటర్ హాఫ్'' చెబుతున్నాడు. ప్లేట్లో వేడిగా దోశెలు వేసి తెచ్చిన శైలజను చూసి తలదించుకుని, చేయి చాపి అలాగే తీసుకున్నాడు. చిత్రంగా అన్పించింది ఆమెకు.

మళ్ళీ ఇంకోసారి దోశ తెచ్చేటప్పటికి.. అప్పటివరకు మామూలుగా వున్నవాడు ఠక్కున కళ్ళపైన అరచేయి అడ్డం పెట్టుకుని ప్లేటు ముందుకు చాపాడు.

''టెంప్టయిపోకురా బాబూ! 'అక్కడ' చూస్తే మొహాలు చీర చెంగులతో కొడతారు'' అంటూ తనకి తనే చెప్పుకుంటున్నాడు.

వింటున్న శైలజకు అతని అభినయం నవ్వు తెప్పించింది. హమ్మయ్య! వాతావరణం కొంచెం చల్లబడే సూచనలు కనిపిస్తున్నాయి అనుకుంటుంటే కొద్దిగా ధైర్యం వచ్చింది అతనికి.

కాఫీ గ్లాసు తెచ్చిచ్చిన శైలజను చూస్తూ ''నా జాబ్ పోయినా ఫరవాలేదని బాస్ కూతురుతో డిస్కషన్స్‌కి 'నో' చెప్పాను. నీకోసమే..'' అన్నాడు.

''మరేం పాపం.. చనువుగా వుంటోందని చెయ్యి వెయ్యాలనుకున్నారు గాబోలు.. ఇప్పుడేంటి? ఆరోజు నేను అరవకపోయుంటే.. అప్పుడే పోయేది మీ జాబ్'' చెప్పింది శైలజ.

''పిచ్చీ! నన్నర్థం చేస్కుంది అంతేనా! అమృతం తాగినవాడికి మామూలు చక్కెర పాలు రుచిగా వుంటాయా? ఏడాదిగా చూస్తున్నావు నన్ను.. నా అంతరంగం ఏమిటో.. నా గుండెగదిలో నీ స్థానమేమిటో నీకు మాత్రం తెలియదూ? ఇక ఆరోజు జరిగిందంటావా? అనుకున్నదొకటి.. అయినది మరొకటి. తానొకటి తలిస్తే, దైవమొకటి తలచినట్లు.. నిన్నేడిపించి దార్లోకి తెచ్చుకుందామని రాంగ్‌స్టెప్ వేసి ఈ పదిరోజులుగా మన సంతోషానికి నేను కూడా దూరమయ్యాను'' చెప్పాడు బాధగా.

''నిజంగా..మరి! నాకు అప్పుడే ఎందుకు చెప్పలేదు?'' కొద్దిగా మెత్తబడుతూ అడిగింది.

''నువ్వు నాకు ఛాన్స్ ఇస్తే కదా! అయినా ఎవడైనా భార్యని పక్కన పెట్టుకుని వెధవ పనులు చేస్తారా? పేరుకి పెద్ద ఆర్కిటెక్ట్‌వి. ఆ మాత్రం ఆలోచించలేవూ? ఏమైనా వుంటే.. గింటే పెళ్ళాం పక్కన లేనప్పుడు ట్రై చేస్కోవాలి కానీ..'' నవ్వుతూ చెప్తున్న అతన్ని ఆపి, ''యూ నాటీ'' అంటూ అతని వత్తైన క్రాఫ్‌ని రెండు గుప్పిళ్ళతో పట్టుకుని అటూ, ఇటూ లాగిపెట్టింది శైలజ.

జగడాల సయ్యాట.. సరాగాల వీచికతో దూరంగా పారిపోయింది. ఇన్ని రోజులుగా విరహగీతికలు పాడుకున్న కాలం విరహమనోహరం అయ్యింది. బెడ్‌రూం పక్కనే విరగబూసిన మల్లెలు గుబాళింపు మాత్రం లోపలికి పంపి తలలు అటు పక్కగా తిప్పుకున్నాయి.

''ఎన్ని వయ్యారాలు పోతావే నెలవంకా'' అంటూ అతని పెదవులు ఆమె మృదువైన నడుం మీద మరోసారి తాకటంతో.. వారిద్దర్నీ కిటికీ సందుల్లోంచి చూసి ఆనందిస్తున్న నెలవంక సిగ్గుపడి పక్కకు తప్పుకుంది. ☆